# అస్థిపంజరం

రచన: శ్రీ కలగర్ల నాగేశ్వరరావు

పూర్వం కన్యాకుబ్జదేశంలో కృతవర్మ, శ్రుతువర్మ అని ఇద్దరు మిత్రులుండేవారు. వాళ్లు బాల్యస్నేహితులు వారి స్వభావము వేరు. కృతువర్మ కార్యదీక్ష కాలవాడు, శ్రుతువర్మ సోమరి. కృతువర్మకు కష్టపడి విజయాలు సాదించడం ఇష్టం. కాని శ్రుతువర్మకు త్రాగుడు, జూజం ఇష్టం.

అయితె ఉన్నచోట్ల అవకాశాలు లేక కృతవర్మ బతుకు తెరవుకోసం పోవాలని నిశ్చయించుకొన్నాడు. శృతువర్మకూడ అతని వెంటే బయలుదేరేడు. ఇద్దరు కలసి, నదులు, కొండలు, లోయలు దాటి మరొక దేశం వెళ్ళేరు. అక్కడ కృతువర్మ అహోరాత్రులు శ్రమపడి పనిచేసి పుష్కలంగా డబ్బు పోగుచేసుకొన్నాడు. శృతువర్మ జూజగాడులతోను, త్రాగుబోతులతోను తిరిగి తుచ్ఛమైన సుఖలకి వెళ్లబుచ్చాడు.

మూడేళ్ళు గడిచాయి. కృతువర్మ తాను సంపాదించిన డబ్బుతో స్వదేశానికి, స్వగ్రామానికి తిరిగిపోవాలని నిశ్చయించుకొన్నాడు. అతును శ్రుతువర్మను నేను మన ఊరికి పోతున్నాను. నీవు కూడ వస్తావా అని అడిగాడు.

‘నాకూడా రావాలనే ఉంది. కాని దేశంలో నాకేమీ సుఖంలేదు. కాని ఎలా రాను? ప్రయాణపు కర్చులకు చిల్లిగవ్వలేదు మంచి బట్టలైనా లేవు అన్నాడు శ్రుతవర్మ.

ఇద్దరు కలసి వచ్చారే మరి కృతువర్మకు ఒంటరిగా వెళ్లుటకు బుద్ధి పుట్టలేదు. శృతవర్మకు మంచి బట్టలు కొని పెట్టి ప్రయాణపు కర్చులు తానే బరిస్తానని చెప్పి అతనిని కూడా తన వెంట బయలుదేర దీసాడు.

వారు తన దేశాన్ని సమిపిస్తుండగా ఒక నిర్జనమైన కొండప్రాంతలో శ్రుతవర్మ తన మిత్రుని చంపి ఆతని శవాన్ని ఒక పక్క వొదలేసి వచ్చి అతని డబ్బును తీసుకొని ఏమి ఎరుగనట్లుగా తన గ్రామం వచ్చేశు. గ్రామసులు కృతవర్మ గూర్చి అడిగారు. శుతవర్మ వారితో తాడిమాట అడిగాడు, మరోదేశం చేరగానే వాడు మారేడు. పాడుబుదులు అలవరచుకొని పాడుస్నేహితులతో తిరిగి ఎందుకు పనికి రాకుండ పోయాడు. దారిలో కర్చుకైన డబ్బులేదు, అందుచేత వాడు అక్కడే ఉండి పోయాడు. అని చెప్పాడు.

శ్రుతవర్మ పూర్తిగా మారేడని చెప్పిన శృతివర్మ తనుమాత్రం ఏమీ మారలేదు. అతను పాదికలాటలో పడి తను శృతవర్మను చంపి కాజేసిన దనమంత పోగొట్టుకున్నాడు. చివరకు అతనికి తన గ్రామములో జరుగుబాట్లు కాలేదు. అతను దేశాంతరాలకు మళ్లీ బయులుదేరేడు.

శ్రుతవర్మ తన కృతవర్మను చంపిన కనుయగుండా నుడుస్తుండగా ‘శ్రుత, శ్రుత’ అని కేక వినిపించింది. వెనక్కి తిరిగి చూచాడు. కాని ఏమి కనిపించలేదు. బ్రమ అయుంటుందని శ్రుతవర్మ ముందుకు సాగేడు కాని మళ్లి ఆదే కేక వినిపించింది.

అతను ఆశ్చర్యంగా ఈసారి శ్రద్ధగా ఆలకించి ఆ పిలుపు దారిపక్క నున్న ఒకపొద వెనకనుండి వస్తుందని తెలుసుకున్నాడు. ఆ పొదదగ్గరకు వెళ్లే సరికి ఒక ఆస్థిపంజరం కనిపించింది.

అతను దాని కేసి నిఘాంత పోరుచూసుండగా ఆ అస్థిపంజరం ‘నన్నప్పుడే మరిచి పోయావా శ్రుత? మూడేళ్ళ క్రిందట నన్ను చంపి నా డబ్బును కాజేశావు, నేను శ్రుతవర్మను. ఎప్పటికైనా తిరిగి కనపడక పోతావా అని నీ కోసం ఇక్కడ రోజు ఎదురు చూస్తున్నాను. ఇవాళ నువు కనబడ్డావు. నా కోరిక తీరినది అన్నది.

శృతవర్మ కంగారుపడి పారిపోదామనుకొన్నాడు. కాని అస్థిపంజరం. అతని గట్టిగా పట్టి నువ్వు ఎక్కడికి పోతున్నావు అని అది శ్రుతవర్మను అడిగింది.

శ్రుతనర్మ నిజం చెప్పేడు.‘మన ఊరెళ్ళేను డబ్బంతా కర్చు అయినది. ఎక్కడైన పని చూద్దామని ఇలా బయలు దేరేను. నన్ను వెళ్ళని నీపుణ్యం ఉంటుంది. అన్నాడు అతను.

అలాగా అయితే నువ్వు కొంచము కూడ మారలేదు అన్నమాట. నీకెప్పుడు ఈ చిక్కులేం నేను నృత్యాలుచేసి నీకు డబ్బు సంపాదించి పెడతాను, ఏ మంటావు, నన్నొక పెట్టెలో పెట్టి తీసుకుపో, నాకా తిండికర్చు లేదు. బట్టకర్చులేదు. ఇంత తక్కువ కర్చుతో హెచ్చు డబ్బు నువ్వింకే విదానా సంపాదించలేవు నేనేం నృత్యాలు చేస్తానా అని ఆశ్చర్యపడుతున్నావు కాబోలు ఇదుగో చూపిస్తాను చూడు. అంటు ఆస్థిపంజిరం రకరకాల నృత్యాలుచేసింది.

చూశావా శృత నీవు ఇష్టంవచ్చినట్లు పాడు. దానికి సరిపోయినట్లుగా నృత్యంచేస్తాను. ఏమంటావు. బొలెడంత డబ్బు సంపాదించవచ్చుకదా? అన్నది ఆస్థి పంజిరం.

నిజమే నివు అన్నట్ల ఎంత ధనమైన సంపాదించవచ్చు అని శృతవర్మ ఒప్పుకొని ఆస్థిపంజిరమును తీసుకొని బయలుదేరాడు. అతను ప్రతిగ్రామములోను తాను పాడుతూ ఆస్థిపంజిరంచేత నృత్యముచేయించాడు. నృత్యచేసే ఆస్థిపంజిరం ఖ్యాతి వాడవాడ లాపుకింది. చివరకు ఆదేశపు రాజుకు కూడా ఈ సంగతి తెలిసింది.

(తరువాయి 11వ పేజీలో)

(6వ పేజీ తరువాయి)

పొగడినప్పుడు మితిమీరి పొంగిపోదు
తెగడువారిని జేరరు ధీరు లిలను
మంచి చెడ్డల గమనించి మనుదురయ్య!
వేంక...

ఎన్ని కష్టముల్ కల్గిన నేమియయిన
మంచివానిని వీడదు మంచి గుణము
నీరు పల్లము వీడక నిలుచురీతి
వేంక...

లేత నగవును జూపించు లెస్సగ భువి
నెదుటివారిని నొప్పింప నిచ్చ లేదు
గొప్పవారికిగల యట్టి గుణము లివియ
వేంక...

గుణము కల్గిన జాలును కులము వలదు
గొనము కల్గిన చాలును ధనము వలదు
గుణము కల్గిన గల్గును గొప్పదనము
వేంక...

అవని హీనుల తోడను నధికుతోడ
చెలిమి చేసిన నయ్యది చేటు దెచ్చు
తెలిసి మెలగెడువాడెపో ధీరుడగును
వేంక...

దుఃఖితుండుగాడు కలిమి దూరమయిన;
పొంగిపోడు ధనము కొంత పొందినంత
సముడు రెండింటను భువిని సత్పురుషుడు
వేంక...


ధైర్యవంతుని దుఃఖము దరియ లేదు
కష్టమెపుడును జేరదు కర్మనిరతు
దేవు నమ్మినవానికి దిగులు లేదు
వేంక...

(18వ పేజీ తరువాయి)

ఆయన ఆసిపంజిరపు నృత్యము కళ్ళారా చూస్తేగాని నమ్మదలచుకోలేదు. ఆయన శృతవర్మకు కబురుచేసి తనదేవిడిలో నృత్యప్రదర్శనం చూడడానికి గొప్ప గొప్ప వాలంత వచ్చారు.

కాని ఏకారణముచేతో ఆసిపంజిరము నృత్యం చేయలేదు. సరే కదా, కదలనవ్వా కదలలేదు. శృతవర్మ ఎన్నో పాటలుపాడి చూశాడు కాని ఏమి ప్రయోజనం లేదు. అది మామూలు ఆసిపంజిరం లాగా పడియున్నది. గాని అందులో విషేషం ఏమి కనిపించలేదు.

శృతవర్మ పరువంటూ ఉన్నట్టయితే అది ఆక్షణములో పోయింది. కాని రాజుగారుకి మాత్రం అవమానం అయింది. ఆయన కోపంలో 'ఈ దుర్మార్గుడు గ్రామీణులైన ప్రజల కళ్ళలో దుమ్ముకొట్టి ఈ ఆసిపంజిరాని అడ్డముగా పెట్టి డబ్బు చేసుకన్నాడు. ఈ వంచకుడును తీసుకొనిపోయి చిత్రవధచేయండి.' అన్నాడు. రాజ బటులు శృతవర్మను తీసుకొనిపోయి చిత్రవధచేశారు.




Manufacturing ¾ H.P. 20 H.P.—3 Phase RPM Motors 960, 1450 & 2890 Monoblock set 2 H.P. to 20 H.P. 3 Phase ½ HP. to 2 H.P.
*Dealers in Madras City:*—UNITED AGENCIES
96, Arminian Street, Madras-1
POPULAR ELECTRICALS,
329, Thambu Chetty St., Madras-1
Sole Agents for Eastwhile Hyderabad & Maharashtra State, M/s. Vijai Agencies
24, Market Road, Secundarabad-3
*Agents for Cuddapah Dt:*—
M/S V. S. REDDY & CO.,
4/192, Dr. Ayyaswami Pillai St.,
Cuddapah (A P.)